రిజిస్టర్డ్ నం. ... 1936 16-11-1990 శుక్రవారం రు. 1.50 పై.

జమీన్ రైతు

సంపుటి: 61 సంచిక 46 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

కుముద్ బెన్ నివేదిక కొంప ముంచుతుందా?

రాజీవ్ ఇంటర్వ్యూ ఎందుకు ఇవ్వలేదు?

కాంగ్రెస్ (ఐ) దయారాశిద్యాంతో కేంద్రంలో శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పాటుచేయడం చెన్నారెడ్డి వర్గీయులకు గుబులు పుట్టిస్తుండగా అసమ్మతీయులు రెట్టింపు ఉత్సాహంతో తమ కార్యకలాపాల్ని ఉధృతం చేశారు. త్వరలో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరుగుతాయనుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో చెన్నారెడ్డి నాయకత్వాన్ని కొనసాగించడం పార్టీకి ఇంతమాత్రం శ్రేయస్కరం కాదని అసమ్మతీయులు అధిష్ఠాన వర్గంపై ఒత్తిడి తెస్తున్నారు. గత పది రోజులు నెల్లూరులో చెన్నారెడ్డి ఏకపక్ష నిర్ణయాలు, అసమర్థ పాలనవల్ల పార్టీ ఇమేజ్ మట్టిగొట్టుకుపోయిందని, నక్సలైట్ల కార్యకలాపాలు పెచ్చుపెరిగి శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని వారంటున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కర్ఫ్యూ అంటే ఏమిటో తెలియని నగరవాసులు ప్రస్తుతం కర్ఫ్యూలో మగ్గుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని వారంటున్నారు. వివాదానికి మూలమైన అయోధ్యలో సైతం సాధారణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ నగరంలోని పాతబస్తీలో ఇంకా కత్తిపోట్లు సంఘటనలు జరుగుతుండడం కేవలం ముఖ్యమంత్రి అసమర్థత వల్లనేనని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలన్నిటినీ అధిష్ఠాన వర్గం దృష్టికి తెచ్చేందుకు అసమ్మతీయులు బృందాలవారీగా ఢిల్లీకి ప్రయాణమవుతున్నారు. ఇప్పటికే పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాజీమంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి ఢిల్లీ చేరుకొని అధిష్ఠాన వర్గంతో మంతనాలు చేస్తున్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ పి. శివశంకర్, డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభృతులుకూడా చెన్నా నాయకత్వం మార్పు అవశ్యకతను అధిష్ఠానవర్గం దృష్టికి తెస్తున్నారట. రాజీవ్ ఆదేశం మేరకు శ్రీమతి కుముద్‌బెన్ జోషి సమర్పించిన నివేదిక సారాంశం అసమ్మతీయులకే అనుకూలంగా ఉండటంతో వచ్చేనెలలోగా రాష్ట్రంలో నాయకత్వం మార్పు తథ్యమని అసమ్మతీయులు ధీమాగా వున్నారు.

సమ్మతీయుల గుండెల్లో గుబులు-
అసమ్మతీయుల శిబిరంలో ఆశలు!

లోక్‌సభ జాబితా

త్వరలో లోక్‌సభ ఎన్నికలు వస్తాయనుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రూపొందించడంలో చెన్నారెడ్డి తలమునకలై వున్నారట. తనను వ్యతిరేకిస్తున్న లోక్‌సభ సభ్యుల్ని వదిలించుకునేందుకు 'ఇదే సరైన సమయం' అని ఆయన భావిస్తున్నారు. తనకు సన్నిహితులైన మంత్రులు

—కొరవ 8వ పేజీలో

దివికేగిన దివి కొండయ్య

రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ శ్రీ దివి కొండయ్యచౌదరి 18 తేది హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన చాలా కాలం నుంచి అస్వస్థులుగా వుండినారు.

కొండయ్యచౌదరి ఒంగోలుజిల్లా కందుకూరు డివిజన్‌లో బలమైన అనుచరవర్గం కల్గిన రాజకీయవాది. ఆయనకు నెల్లూరుతోనూ సంబంధాలెక్కువ. విద్యార్థి దశలో

—కొరవ 8 వ పేజీలో

దొంగసర్టిఫికేట్లతో ఉద్యోగాలు- గూడూరు మునిసిపల్ గోల్మాల్

గూడూరు మునిసిపాలిటీలో ఉద్యోగాల విషయమై పెద్ద కుంభకోణం జరిగినట్లు టౌనులో ప్రచారంగా వుంది. ఇది నిన్నా మొన్నా జరిగిన గోల్మాల్ కాదు. 1976 నుండి ఈ పథకం ప్రకారం జరుగుతున్న కుంభకోణం.

గవర్నమెంట్ చట్టం ప్రకారం, లోకల్ బాడీ పద్ధతిలో వివిధ శాఖలవారికి ఉద్యోగాలివ్వాలి. అయితే క్రింది స్థాయి ఉద్యోగులు కొందరు, పథకం ప్రకారం లోకల్ [illegible] లో అధికారులకు తప్పుడు సమాచారం అందజేసి, తమకు [illegible] సమర్పించినవారికి [illegible] ఉద్యోగాలు [illegible].

ఇలా [illegible] విషయమేమిటంటే ఇటీవలి కాలంలో ఉద్యోగాలలో నియమితులైన కొందరు అభ్యర్థులు [illegible], తప్పుడు సర్టిఫికేట్లు దాఖలుచేసి ఉద్యోగాలు పొందినట్లు చెప్పుకున్నారు. ఒక గుమాస్తా ఈ విషయం [illegible] బయటపెట్టాలని [illegible]. దొంగ సర్టిఫికేట్లతో ఉద్యోగాలలో చేరిన [illegible] "సర్వీసు" [illegible].

[illegible] 1976 నుండి జరిగిన వివిధ నియామకాలపై సమగ్ర దర్యాప్తు జరిపితే చాలా విషయాలే బయటపడతాయట. కలెక్టర్‌గారు [illegible] పూనుకొంటారా?

గూడూరులో వ్యాపిస్తున్న విషజ్వరాలు

గూడూరు టౌనులో ఇటీవల విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. మొన్న కురిసిన వానకు టౌనంతా నీరు రావడం, వాన తగ్గినా గుంటలు, గోతులలో ఆ నీళ్ళు నిల్చిపోవడం; ఇంకొక ప్రక్క టౌనులో పెంట సక్రమంగా తీయక- అది [illegible] చేరి కుళ్ళిపోయి, దుర్గంధం వెదజల్లుతూ

జిల్లావార్తలు

నిల్చి పోతుండడంతో. దోమలు విపరీతమైనాయి. [illegible] దోమలు [illegible] రాత్రివేళల్లో [illegible] ఫ్యాన్లు తిర్గినా ఆ దోమల దాటికి తట్టుకోలేకపోతున్నాయి. గూడూరువాసులు కంటి నిండా నిద్రపోయి ఎన్ని రోజులైందో చెప్పలేము.

దీని ఫలితంగా ప్రతి ఇంట్లో విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్లు మామూలైపోయాయి. ఆస్పత్రులు, క్లినిక్‌లు రోగులతో కిటకిటలాడుతున్నాయి. చిన్న పిల్లలు వాటికి తట్టుకోలేక పోతున్నారు.

టౌనులోని చాకలిపేట, ఇందిరానగర్, జానకిరాంపేట, జనిగిసాహెబ్‌పేట, కొత్త శ్రీరాములపాళెం, కటుకాలపేట, హరిజనపాళెం వంటి ప్రాంతాలలో దోమల బెడద అపరిమితం. కానీ ఈ సిబ్బంది వాటి సంగతే పట్టించుకోవడంలేదు. అదికాకుండా చెత్త ఎత్తించే పనికి సిబ్బందిని పురమాయించడంలేదు.

కౌన్సిలర్లుండే- కౌన్సిల్ సమావేశం నాడు గొంతు చించుకొని అరవడం తప్ప-ఇటువంటి సమస్యలు పట్టించుకోరు.

కమీషనర్‌గారైనా తమపై దయతల్చి-చెత్త ఎత్తించి, మురుగు కాలువల్లో బురద తీయించి దోమల బారినుండి కాపాడాలని గూడూరు పౌరులు వేడుకొంటున్నారు.

రావిగుంటపాళెం రోజ్‌గార్ దర్యాప్తు కోరిక

వాకాడు మండలం రావిగుంటపాళెం గ్రామపంచాయితీలో రోజ్‌గార్ నిధులు దుర్వినియోగమైనాయని, దీనిపై దర్యాప్తు జరపాలని కోరుతూ ఉపసర్పంచ్ శ్రీ టి. వెంకటయ్య కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రోజ్‌గార్ క్రింద ఈ గ్రామానికి రు 61,500 లు మంజూరైనాయట. అయితే వాటిని ఏ పనులకు ఎంతెంత ఖర్చు పెట్టిందీ పంచాయితీ సభ్యులకు చెప్ప

—కొరవ 6 వ పేజీలో

తర్వాత కాలంలో మహా నటులను తయారుచేసిన 'తెలివి తెల్లవారిన మూక'

(గతవారం కొరవ)

ఇతర నటులు

దొరసామి మేకల్లురు సుందరరాజు గారు విల్వానాధుడు, బొబ్బిలి రంగారావు పాత్రలు ధరించేవారు. విగ్రహ పుష్టి, చక్కని కంఠస్వరముగలవారు. అభినయమునకూ నేర్పరి. వలీఖాన్ పాత్రధరించిన రామానుజాచారి, రామ జోగయ్యంగార్లను ఎన్నదగినవారే. శాస్త్రులవారు వ్రాసిన 'తురక తెలుగు' పలికేటట్లుండేది గాని, నేర్చినట్లు చేసేవారు. శ్రీ హనుమంతరావుగారి పిదప ఉషపాత్రను కోవూరి గోపాలకృష్ణయ్యగారు ధరించేవారు. పురుషుడు స్త్రీ వేషము వేసినాడనే మాట అనిపించేదికాదు సరికదా, ఆ వేషమునందు అతని అందచందములు-ఆ 'ఉషా' కన్యకయేనా అనిపించేవి. రంగసామి చిత్రలేఖ వేషము వేయుటకు ముందు, గుంటూరు శివరామయ్యగారు ఆ వేషమును ధరించేవారట వారును చాలా గొప్పగా నటించేవారందురు. కనుపర్తి సుబ్రమణ్యంగారు దుష్యంతుని సారధిగాను, ఖుద్రూకాకాగాను నటించేవారు. యుగంధరపాత్రయు, పాపారాయుని పాత్రయు ఒకటి రెండు సార్లు వేసినారు. వీరి విగ్రహము రంగస్థలమునకు వింతైనది కంఠస్వరము గంభీరమైనది అభినయమును ప్రశస్తమైనది. నాగరాజు, నాగరాజు అని యొక నటుడు. ఈయన ప్రతాపరుద్రుని పట్టుకొన్న తురకంలోను, బొబ్బిలిలో యుద్ధ సమాచారము తెచ్చు హర్కారులలోను వచ్చేవారు. ఈయన ఆ తురక తెలుగును సహజముగ సంభాషించుచు అభినయించు నప్పుడు ప్రేక్షకులంతరూ కడుపు చెక్కలగునట్లు నవ్వేవారు. ఏ నాటకమునందైన చిల్లర పాత్రలను చక్కగా నటించినప్పుడే ఆ నాటకము రాణించును. ప్రతిహారి వేషము వేయుచుండిన ఆళ్వార్స్వామి గారినికూడ విడువకూడదు. ఆయన వెంకట

> నెల్లూరు నాటక సమాజాలు - నటులు
>
> ★
>
> డాక్టర్ కె. ఎస్. కేసరి ముచ్చట్లు

రంగాపురం వద్ద ప్లీడరు గుమాస్తాగా నుండేవారు. ఆయనయు తన పాత్రను ఎంతో నైపుణ్యముతో నిర్వహించేవారు.

ఈ సమాజమున మరియొక విశేషము కలదు వీరు హార్మోనియము నుపయోగించువారు కారు; తంబురను, ఫిడేలను శృతికై వాడెడివారు. మృదంగమునేగాని తబలాను అంగీకరించలేదు. వాద్యగాండ్రు రంగాభిముఖముగ నుండువారుగాని రంగస్థలమునకు ముందు కూర్చుండేవారుకాదు.

—కొరవ 8 వ పేజీలో

•• సంస్మరణ



మా ఇంటి జ్యోతి, మా ఇలవేల్పు

మొలకల ప్రభావతమ్మ

పరమపదించి 18-11-90 తేదికి

సంవత్సరం గడిచింది

ప్రథమ వర్ధంతి

సందర్భంలో ఆమె జ్ఞాపకాలను తలచుకుంటూ,

ఆమె ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని

భగవంతుని ప్రార్థిస్తూ

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

మొలకల గోపాలకృష్ణారెడ్డి (భర్త) కోవూరు

మరియు కుటుంబసభ్యులు

జమీన్‌రైతు

అస్థిరత, అయోమయం!

సరిగ్గా మూడేళ్ళ ప్రజాస్వామిక ప్రయోగం తర్వాత భారతదేశానికి లభించిన బహుమతి-అస్థిరత, అయోమయం. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ప్రభుత్వాలు వుంటాయో వూడుతాయో తెలియని యోమయావస్థలో వుండిపోయాడు దేశం.

కేవలం 11 శాతం పార్లమెంట్ సభ్యులకు నాయకుడైన చంద్రశేఖర్ ఈనాడు మనకు ప్రధాన మంత్రి. పూర్తిస్థాయి మంత్రివర్గనిర్మాణము, మంత్రులతో సమానమైన ప్లానింగ్ కమీషన్ వంటి పదవుల నియామకం పూర్తయితే ఆయన తరఫున పార్లమెంట్ బెంచీలలో అసీనులయ్యే లోక్‌సభ సభ్యులే మిగలరు. ఇంతటి విచిత్రమైనపరిస్థితి భారత పార్లమెంటరీ చరిత్రలోనేకాదు, ఏ ప్రజాస్వామిక దేశ చరిత్రలోనూ ఏర్పడివుండదు. తనకంటే మూడున్నర రెట్లు బలోపేతమైన కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పరిపాలనచేయాలి ప్రధానమంత్రి. రాజీవ్‌గాంధీ దయదల్చినన్ని రోజులే ఆ ప్రభుత్వం నిలుస్తుంది; ఆయన కరుణ లోపిస్తే కుప్పకూలిపోతుంది. దేశంలోని రాజకీయపరిస్థితి తనపార్టీకి అనుకూలంగా లేనందువల్లనే రాజీవ్‌గాంధీ ఈ ఏర్పాటుకు సమ్మతించాడన్నది విదితమైన విషయం. మధ్యంతర ఎన్నికలలో తనపార్టీకి మేలుజరుగుతుందన్న విశ్వాసం కలిగిన మరుక్షణం రాజీవ్‌గాంధీ నిర్ణయమేమౌతుందోకూడా స్పష్టమైన విషయమే. రాజకీయాధికారం పట్ల సమస్థాయి లాలసత కలిగిన మరొక నాయకుడి దయాదాక్షిణ్యాలపై ప్రభుత్వం నడపడంకంటే సంకటపరిస్థితి ఏ అధినేతకూవుండదు.

ఇంకొకప్రక్క రాష్ట్రాలూ అట్లనేవున్నాయి గుజరాత్, రాజస్థానాలలోని ప్రభుత్వాలు ఢిల్లీపలికే తుమ్మితే ఊడే ముక్కుచందంగా నిల్చాయి. అప్పిజా సైపుపెరికితే ప్రాణం గుటుక్కుమనే రోగివంటి ప్రభుత్వాలివి ఉత్తరప్రదేశ్‌లో ములాయంసింగ్ యాదవ్ కుర్చీ క్రింద గోతుత్రవ్వడం మొదలైపోయింది. మునిగిపోతున్న ఆ పడవను కాపాడడానికి ఆ రాష్ట్ర కాంగ్రెస్‌వాదులూ ఇష్టపడడంలేదు అధిష్టానవర్గం బలవంతంచేసి ఒప్పించినా, అది తాత్కాలికమే. ములాయంసింగ్‌ను తప్పిస్తే, పదవి స్వీకరించే స్తోమతకల్గిన మరొకనాయకుడు లేదా పార్టీకూడా లేవక్కడ

బీహారులో ఉధృతంగా చెలరేగిన రాజకీయ తుఫానుకు లల్లూ ప్రసాద్ యాదవ్ నావ నిలుస్తుందన్న ఆశలు అంతరించిపోయాయి. బి. జె. పి. కి స్వంతబలమున్న హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో తప్ప మరే ఉత్తరాది రాష్ట్రంలోనూ సుస్థిర ప్రభుత్వం ఏర్పడే అవకాశాలులేవు

నలభైమూడేళ్ళ సుదీర్ఘకాలంలోకూడా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా మరొక జాతీయపార్టీ తయారుకానందువల్లనే భారతదేశ రాజకీయవ్యవస్థ ఇటువంటి క్లిష్టపరిస్థితులలో పడిపోయింది కాంగ్రెసేతర పార్టీకి అధికారం కట్టబెట్టాలనే ప్రజల వాంఛకు అర్థవంతమైన ప్రత్యామ్నాయం దొరకకపోవడం విచారపడవలసిన విషయం. ప్రజలు కాంగ్రెస్‌మీద కినుకవహించినప్పుడల్లా సింకదలేని నాయకుల చేతిలోకి అధికారంపోయి, దేశం అశాంతిమయమౌతున్నది; అస్థిరత రాజ్యంచేస్తున్నది. మన రాజకీయ వ్యవస్థలో ఏర్పడిన ఈ శూన్యాన్ని పూరించాలంటే, ప్రతిపక్షనాయకులకు అధికారదాహం, వ్యక్తిగత ప్రతిష్టపై మమకారం, తానొక్కడే అధికుడన్నన్న అహంకారం, స్వార్థపరత్వం వుండకూడదు. దేశాన్ని ప్రేమించే గుణంతో, ప్రజల సంక్షేమాన్నికోరే లక్ష్యంతో రాజకీయాలునడిపే నాయకుడు వచ్చినంత వరకు ఈ శూన్యం శూన్యంగానే వుండిపోతుంది. ఆరోజు వచ్చేంత వరకు ప్రజలు కాంగ్రెసుకు ప్రత్యామ్నాయాన్ని వెదికే పిచ్చిపని చేయకుండదం ఉత్తమం.

జనతాదళ్ నాయకులు ప్రజలు తమకిచ్చిన సువర్ణావకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నారు. పాలించడంచేతకాక తమపార్టీని ముక్కలింపిక విస్తరి చేశారు. అయినా వారికి బుద్ధివచ్చినట్లులేదు. బోఫోర్సు వంటి పాతపాటలే పాడి మళ్ళీ గద్దెక్కాలనే లాపత్రయం ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి నాయకులందరికీ ఎన్నికలలో డిపాజిట్లుకూడా రానివ్వకుండా పరాభవిస్తేగాని గుణపాఠం జరుగుతుంది.

జమీన్‌రైతు

16-11-1940

16 పేజీలు అణా

నెల్లూరు వార్తలు

నదీ ప్రవాహం

18 తేది ఉదయం పెన్నానదికి 10 అడుగుల నీరు వచ్చింది పదేళ్ళుగా యింత ప్రవాహం ఎప్పుడూ రాలేదు.

రైలుకట్ట తెగుట

గూడూరు ఓడూరుమధ్య రైలుకట్ట 7-8 అడుగులు తెగినట్లుకూడా తెలుస్తున్నది.

విత్రగుంట సెటల్మెంటులో కాల్పులు

ఈ సెటల్మెంటులోవుండే ఎరుకల, రామ్మరులు కొట్టుకున్నారు. పోలీసులు నాట్లమార్గ కాలిస్తే మూడుమార్లు ప్రేలలేదు. గల్యాటణిగింది. 88గురు అరెస్టు అని వెంకటగిరి సిపాయిల

తుపాకుల మాతేర్గిన్నవే

వెంకటగిరి కంచెల గలాటా

కంచెల విషయంలో వెంకటగిరి రాజాకి విన్నంగా యాలాలు పెట్టడానికి యిరువరు తరపున గూడ్సి కొందరు రైతులువెళ్ళి మహారాజ్ కుమార్ గారితో మాట్లాడినట్లును రాజాగా పరిష్కరించదానికి అనుకూలంగాఉన్నట్లును కాబట్టి రిక్కవర్తి తులంకాగేరి తిరుగా మాట్లాడాయురావేసుకున్నట్లును తెలుస్తున్నది.

50 ఏళ్ల క్రితం ఈ వారం

పాలెంకోట దగ్గరా కొండపాలువ కొన్ని గ్రామాల రైతులు మాత్రం కంచెల యాలాలవద్దతిని తీసుకోకుండా ఆక్షేపణతో నిలచి ఉన్నది.

పెన్నా బ్రిడ్జిమీద యిద్దరు చనిపోయారు

10తేది సా॥ 6 గం॥ లప్పుడు రైల్వే బ్రిడ్జిమీద ఉత్తర దిక్కునుండి రక్షణం వస్తూ ఎదురుగుండా వచ్చే యింజను క్రిందబడి నెల్లూరు డిస్ట్రిక్టుకలెక్టరు ఆఫీసు గుమాస్తా పాటూరు వెంకటసుబ్బారెడ్డిన్ని ఒంగోలు నె 600 దు పోలీసు కానిస్టేబిలు మహబూబ్ సాహేబున్నూ యిద్దరు చనిపోయారు.

వీరు బ్రిడ్జిమీదవచ్చేటప్పుడు తీవ్ర వర్షము, గాఢాంధకారమైనరాత్రి, వీరికి లోదు ఇంజను వెనుకకు వస్తున్నందున సర్చిలైటు వుండి వుండదు. ఈ కారణాలచే ఈ ప్రమాదం జరిగి వుంటుంది.

నరదు పాటూరు వెంకటసుబ్బారెడ్డి నెల్లూరు డిస్ట్రిక్టుకలెక్టరువారి తోటి అల్లూరు తాలూకా ఆఫీసు తనిఖీకి వెళ్ళి అవసర పనివుందని 10 తేది సాయంత్రమే అల్లూరు నుండి బస్సులో వైలుదేరి వచ్చాడట ఇంకను బాలవయస్కుడని ప్రతీతి

రెండవ మనిషి వివరాలు తెలియవు. కాని తోటలో వున్న చిన్న నోటు బుక్కును బట్టి ఆయను గుంటూరు నె 600 దు పోలీసు కానిస్టేబిల్ మహబూబ్ అని తెలుస్తున్నది

వీరిద్దరు బండి క్రింద ప్రమాదవశాత్తు బడ్డారని స్పష్టంగా తెలుస్తూ ఎందుకో పోస్టుమార్టముకు పంపరు॥

అరటి రైతులంటే అలుసెందుకు?

రైతులు అరటితోటలు సాగుచేయడం భారతీయ న్యాయశాస్త్రం ప్రకారం శిక్షార్హమైన నేరమా అన్న అనుమానం కల్గుతున్నది. నెల్లూరుజిల్లాలోని తీరప్రాంతాలలో చాలామంది రైతులు అరటితోటలు సాగుచేస్తున్నారు. ఎకరాకు 10 వేలరూపాయల పెట్టుబడి అవసరమైన సేద్యం ఇది నగలు తాకట్టుపెట్టి, అధిక వడ్డీలకు అప్పులుతెచ్చి అరటితోటలు సాగుచేస్తే. తుఫానువచ్చిన గంటకల్లా తోట సర్వనాశనమైపోతున్నది. రైతుకొంప మునిగిపోతున్నది

తుఫానుకు గుడిసెంలోని బాటాకులు నాలుగు ఎగిరిపోతే నాయకులు, ప్రభుత్వయంత్రాంగం నిముషాలమీద పరుగులుపెట్టి, సాయం అందజేస్తారు. వారి ఇళ్ళ రిలుపులు కట్టి, డబ్బు దేబిరిస్తున్నారు. కాని అరటి తోట నాశనమైతే ఎకరాకు రు 850 లు పరిహారమట; అది రెండున్నర ఎకరాలు దాటితే, వాడు జమీందారట. పదివేల నష్టానికి మూడు వందలు పరిహారం ఇస్తే

జమవాణి

రైతు ఏమి కావాలి॥ ఏ నష్టమైనా పెట్టుబడి అధారంగా అంచనావేయాలి అరటితోటలు, పండ్లతోటలకు ఆ ప్రకారమే పరిహారం ఇస్తున్నారు. అరటితోటల రైతులను మాత్రం భిక్షగాళ్ళుగా భావించి, ముష్టి వేస్తున్నది ప్రభుత్వం. పైగా తుఫాను నష్టానికి సెప్టెంబరు వరకు రైతులను త్రిప్పుతున్నారు.

అరటితోటలవంటివాటికి భీమాసౌకర్యం కల్పిస్తే-రైతులు ఒకరి దయాధర్మంమీద ఆధారపడవలసిన అగత్యం వుండదు. తుఫాను వస్తున్నదంటే ప్రాణాలుపిడికిట్లో పెట్టుకొని బ్రతకవలసిన అగత్యంరాదు.

—అణగారిపోయిన ఒక అరటిరైతు

సంతపేటలో లారీలు నిషేధించండి!

నేషనల్ హైవేపై వెళ్ళే లారీ ట్రాఫిక్ సంతా ఇప్పుడు సంతపేటవైపు వెళ్తున్నారు. ఈ రోడ్డులో సైకోసప్పటరివి రెండు, ఎబిఎం, సైంట్ జాన్స్ స్కూళ్ళు

—కొరవరివ పేటలో

ప్రముఖ సెక్సాలజిస్టుగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న డాక్టరుగారికి అభినందనలు

సెక్సాలజీ (లైంగిక విజ్ఞానము) లో నూతన ప్రక్రియనుచేపట్టిన

డాక్టర్ ఇ. రాజగోపాలరెడ్డి గారిని

ఆంధ్రప్రదేశ్ మెడికల్ యూనివర్సిటీ రాష్ట్రములోని అన్ని మెడికల్ కాలేజీలలో గెస్ట్ లెక్చర్స్ యివ్వమని ఆహ్వానించడంతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు.

ఇటీవల Indian Association for studay of Sexually Transmitted Diseases ఫిబ్రవరి 9, 10 తేదీలలో కొచ్చిన్‌లో నిర్వహించనున్న నేషనల్ కాన్ఫరెన్స్ లో సెక్సాలజీపై గెస్ట్ లెక్చర్ యివ్వమని అయన్ను ఆహ్వానించడంతో జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది.

స్వయంకృషితో యింతటి అసాధారణ గుర్తింపు పొందిన డాక్టరుగారు ఈ ప్రక్రియ డాక్టర్లకే పరిమితం కాకుండా అసక్తిగల ప్రతి వ్యక్తికి అందుబాటులోకి తీసుకొని రాగలరని ఆశిస్తూ అభినందిస్తున్నాను.

టి. వి. రమణారెడ్డి,

రిటైర్డ్ మేనేజర్, వి. ఆర్. కాలేజి-నెల్లూరు

స్వర్గ నిర్మాణానికి దేవుడు చేసిన మోడల్-మారిషస్

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

తరం మేము ఒక వ్యానులో హోటలుకి బయలుదేరాము.

వీస్తున్న చల్లనిగాలితో మాట్లాడుతూ వ్యాను పరుగు తీస్తుంటే, మారిషస్ అంటే వాకు కలిగిన తొలి దురభి ప్రాయం తొలగిపోయింది. పొరిగ ప్రకృతి సౌందర్యం కనిపించే దారి వెంట హోటలు చేరుకున్నాం. ఆ హోటలు గది

పోయానని వేరే చెప్పనవసరంలేదు. తెల్లవారింది.

కిటికీలోంచి చూస్తుముగదా, హోటలు భవనంవున్న కారణంగా ప్రాంతం మనోహరంగా తోచింది. ఊరు చిన్నదేకావచ్చు; ఉన్నత సౌధాలు లేకపోవచ్చు. విశాలంగా రోడ్లు లేకపోవచ్చు; ఏ ధనం ఇరుకుగా కనిపించవచ్చు. ఏమైతేనేం, ఉన్నంతలోనే అందాలు దిద్దుకున్న ఆ ప్రాంతాన్ని చూసి నేను మురిసిపోయాను. మనిషికి కావలసింది ఆడంబరమైన వస్తువులుకాదు;

—కొరవ 9వ పేజీలో

'వాడు'

'రసిక్'

నా గుండె ఒక కోవెల
నా గళమొక కోయిల
కూతకు మొదలెస్తుంది నిరంతరం
ఆనా నామం—

నా మనసొక పసిడు
నా రసన ఒక కుసుమం
అంపిస్తుంది అనుక్షణం
బీసస్ నామం—

నా నాలి ఒక దర్వి
నా పెదాలు పాస్తరాలు
కువకువ మంటాయి సతతం
శ్రీరామ నామం—

ఆర్తిగా అడుస్తాను అల్లాయని
ఎలుగెత్తి పిలుస్తాను యెహోవాను
పాహిపాహి యంటాను పరమేశ్వరుణ్ణి.

నా ఆర్తి, నా ఎలుగు, నా పాహిపిని
నా గుండెలోనుండి
నా మనసులోనుండి
నా నాలిలోనుండి
నాకు 'వాడు' ప్రతిధ్వనిస్తాడు
నాకు 'వాడు' పలుకుతాడు
నాకు 'వాడు' ప్రత్యక్షమౌతాడు

నా గళానికి, నా రసనకు, నా పెదాలకు
నాలోనుండే 'వాడు' ఆరాధిస్తాడు

నాలో శక్తిరంగావున్న 'వాడి' కోసం
నలుదిక్కులా కలయజూడటమెందుకు
పలుతావులంటా పరుగుదీయడమెందుకు

"అంతా 'వాడే', అందరూ ఒక్కడే"
అన్న ఎఱుక వుంటే
నానే 'వాడు', 'వాడే' నేను.

వెంకటగిరిలో ఇటీవలు నిర్వహించిన ఉచిత నేత్రచికిత్సా శిబిరం సభలో ప్రసంగిస్తున్న లయన్స్ గవర్నర్ కె.ఎస్.ఎ. హెబ్బార్; డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్.ఓ శేషగిరినాయుడు, నెల్లూరు నార్త్ రోటరీక్లబ్ అధ్యక్షుడు కలిమిలి శ్రీహరి, వెంకటగిరి లయన్స్ అధ్యక్షుడు డాక్టర్ బాలకుమార్, డాక్టర్ కృష్ణారెడ్డి.

గానో ఆకర్షిచాయి. ఎత్తుపల్లాలు లేక సాఫీగా సుందరంగా సాగుతున్న రోడ్లు; ఇరువైపుల అంగరక్షకులలావున్న చెరకుగడలు. అక్కడక్కడ కనిపించే పొడుగాటి కొబ్బరిచెట్లు చూడ ముచ్చట గొలిపాయి. సుమారు 80 కిలో మీటర్లు ప్రయాణం చేసిన తర్వాత గోల్డ్ క్రెస్ట్ హోటలు చేరుకున్నాము. హోటలు గది పరిశుభ్రంగా, టి.వి మొదలైన వాటితో కనులపండువు చేసింది. కండనిండా నిద్ర

నెల్లూరు పెద్దాస్పత్రి అమ్మ, అబ్బ లేని అనాధ అయిపోయింది!

నెల్లూరు పెద్దాస్పత్రి గబ్బు ఆస్పత్రిగా మారిపోతూంది. నెల్లూరు టౌనులో ఇందరు మరానా పెద్దమనుషులున్నారు. రాజకీయ వాదులున్నారు, అధికారులున్నారు. సవాలక్ష సేవాసంస్థలున్నాయి, పెద్ద పెద్ద మేధావులున్నారు. రాష్ట్రంలో నే పేరుపొందిన నాయకులున్నారు. కానీ ఎవరికీ ఆస్పత్రి బాగోగులు పట్టవు; ఎవరూ అందులోకి తొంగి చూడాలనికూడా అనుకోరు; ఎవరికీ ఆ ఆస్పత్రిలో పేదలు పడుతున్న బాధలు అర్థంకావు.

నెల్లూరు పెద్దాస్పత్రి నికరంగా పేదల ఆస్పత్రి. పది రూపాయల ఫీజు చెల్లించగలిగిన ప్రతివాడూ ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు పెడ్తాడుతప్ప, దీని ముఖంకూడా చూడడు. ఏ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రినికూడా ప్రజలు ఇంతగా వెలివేయరు. ఒక్క నెల్లూరు ఆస్పత్రికే ఆ ఘనత దక్కుతుంది. డాక్టర్ల ఫీజుకు అప్పుకూడా పుట్టని దుర్భర పరిస్థితులలో వుండేవారు, పోలీసు కేసులలో ఇరుక్కున్నవారు, ఏ ప్రమాదంలోనో చిక్కుకొని, దారినపోయే వాడెవరో దయతల్చి తీసుక వచ్చినవారు తప్ప-సాధారణ రోగులెవరూ పెద్దాస్పత్రివైపు ముఖం త్రిప్పడానికికూడా భయపడి పోతున్నారు. అక్కడి పరిస్థితులు అంత దారుణంగా వున్నాయి.

డాక్టర్లు కొల్లలుగా వున్నారు. వారి కున్న డిగ్రీలుకూడా పెద్ద పెద్దవి. ఆస్పత్రి దాటి బయటకొస్తే ప్రైవేటు రోగులు వారిని దేవుళ్ళలాగే చూస్తారు. నిద్రకూడా పోనివ్వకుండా అర్ధరాత్రికూడా ఇళ్ళదగ్గర వైద్యం కోసం చుట్టుముడతారు. కానీ పెద్దాస్పత్రిలో మాత్రం అదే డాక్టరు వైద్యం చేస్తున్నాడని తెల్సినా, పోయి చేరడానికి భయపడి పోతున్నారు. పిల్చి బెడ్ ఇస్తామన్నా వద్దుబాబో అని దండం పెడ్తున్నారు.

ఆ ఆస్పత్రి ఆస్పత్రిలాగా వుండక పోవడమే అందుకు కారణం. లోపలకు అడుగుపెడితే ముక్కులు పగిలిపోయే కంపు బాత్ రూములున్నచోట వరండాలో నడుస్తున్నా వాంతి వచ్చినంత పనవుతుంది. వార్డులలో తిరగాలన్నా ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టుకోవలసిందే. సక్రమంగా శుభ్రం చేసే వాడు లేక మొజాయిక్ ఫ్లోరింగ్‌కూడా నల్లగా నాపరాయి పరచినట్లు మారిపోయింది. ఏ జన్మలోనో చేసిన పాపానికి ఈలోకంలోనే శిక్ష అనుభవించ యముడు పంపగా వచ్చినవారు తప్ప-ఆస్పత్రి బాత్‌రూములలో అడుగు పెట్టలేరు.

ఇంకొక ప్రక్క అవినీతికూడా అదుపంటూ లేకుండా పోయింది. ఆపరేషన్లకు ఫిక్సెడ్ రేట్లు ఫిక్స్ అయిపోయాయి. రేటు

సింహపురి

చెల్లించనిదే పేషంట్‌ను ఆపరేషన్ టేబిల్ పైకి తరలించరట. వారమైనా, పది రోజులైనా ఆపరేషన్ రేటు కోసం ఎదురు చూడాల్సిందే! మామూలు వైద్యం కోసం వెళ్ళేవారుకూడా బెడ్ అలాట్‌మెంట్‌కి ఒక రేటు. రోగం తగ్గకముందే డిశ్చార్జి చేసేస్తామని బెదిరించినప్పుడల్లా కొంతకొంత చెల్లిస్తు వుండవలసిందేనట.

ఏటన్నింటికంటే దారుణమైనది-సిబ్బంది కనుల్లో, నర్సుల్లో గతిలేక ఆస్పత్రికొచ్చారనే ధోరణిలో, సిబ్బంది రోగులను చులకనగా చూస్తున్నారట.

ఆస్పత్రిపై ఎవ్వరికీ అదుపులేదు. ఎవరి ఇష్టారాజ్యం వారిది. డాక్టర్లదారి డాక్టర్లది, సిబ్బందిదారి సిబ్బందిది. అడిగే వాడు లేడు, అనిగించుకునే వాడు లేడు, డ్యూటీ చేయమని చెప్పే వాడు లేడు, చెప్పేందుకనేవారులేరు. అమ్మ అబ్బలేని అనాధ సంస్థ అయిపోయింది నెల్లూరు ఆస్పత్రి. ఆస్పత్రిలోని ఒక్కొక్కరోగిని కదిలిస్తే, ఒక్కొక్క వేదింపుకథ బయట పడుతుంది. కొల్లలుగా అవినీతి భోగాతాలు వెలికి వస్తాయి.

భూరిభవనం, ఆధునిక పరికరాలు, సమర్థులైన డాక్టర్లు, నిపుణులు వుండికూడా ఇంత పెద్ద ఆస్పత్రి ఇంత అధ్వాన్నంగా తయారు కావడం శోచనీయం. 'సింహపురి సేవా సమితి' వంటి సంస్థలు ముందుకు వచ్చి, ఆందోళన జరిపి నిర్వాహకులను దారికి తెచ్చి, ఆస్పత్రిని పేదలకుపయోగపడేటట్లు చేయకూడదా?

మత సామరస్యం కోసం రక్తదానం

దేశంలో మత సామరస్యం కోసం అందరూ సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుతుంటే- మన తిక్కవరపు సుకుమారరెడ్డి మాత్రం రక్తదాన కార్యక్రమం నిర్వహించాడు. 8 తేది హోటల్ అశోక్ సమావేశ మందిరంలో ఈ సందర్భంగా ఒక చిన్న సభ. సి.పి.ఐ నాయకుడు శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి అధ్యక్షతంచాడు. ఎమ్మెల్యే శ్రీ ఆనం కోదండరామరెడ్డి, జనతాదళ్ నాయకుడు శ్రీ కోవి రామయ్యచౌదరి తదితరులు మాట్లాడారు.

—కొరవ 8వ పేజీలో

• సంస్మరణ •

శ్రీమతి

పి. ఉమామహేశ్వరి

జననం : 18-7-64

మరణం : 16-11-81

నీవు జీవించినది కొద్దికాలమే అయినా మా అందరిపైనా శాశ్వతమైన చెరగని ముద్రవేశావు. నిన్ను మనసారా స్మరించుకుంటూ నీ స్మృతులను కలకాలం మా హృదయాలలో పదిలపర్చుకొని నిన్ను ఏనాటికీ మరువలేని నిన్ను పోగొట్టుకున్న ప్రతి ఒక్కరం.

నెల్లూరు జిల్లా విశేషాలు
విశ్లేషకుడు

తృటిలో తప్పిన తుఫాన్

నెల్లూరు జిల్లాకు మరోక జలగండం వెంట్రుకవాసిలో తప్పిపోయింది. 12 తేదీ విశాఖపట్నం సమీపంలో పుట్టిన తుపాను దక్షిణంగా పయనించి నెల్లూరు పై పడనున్నదనిపించింది. అయితే అదృష్టవశాత్తు అది సముద్రంలో స్థలం మార్చుకుని వెంటనే తీరవేగంతో పరుగులు పెట్టి మద్రాసు, ఆంధ్ర సరిహద్దులలో తీరందాటి, అదే స్పీడుతో కర్ణాటక వైపు తరలి పోవడంతో జిల్లాలో ఎక్కువగా తుపాను విధ్వంసం జరగలేదు. చిత్తూరు జిల్లాలో కురిసిన భారీ వర్షాలవల్ల కాళంగి వంటి నదులు పొంగడంతో సూళ్ళూరుపేట ప్రాంతం జలమయమైంది. వెంకటగిరిలో కొన్ని చెరువులు తెగాయి.

తుపాను సముద్రంలోనే నిల్చి ఉద్ధృత రూపం ధరించిన తర్వాత తీరం దాటివుంటే నెల్లూరు కకావికలై పోయివుండేది. ఈ ఏడాది తుపాన్లనో ప్రకృతి మాత మనపట్ల కరుణ చూపుతున్నట్లుంది.

కలెక్టర్ బదలీపై ఇంకా ఊహాగానాలు

కలెక్టర్ శ్రీ కొప్పుల రాజు బదలీపై ఇంకా ఊహాగానాలు సాగుతూనేవున్నాయి. ఆయనమాత్రం వీటితో నిమిత్తంలేకుండా తనపని తాను చేసుకపోతూనేవున్నారు.

అడిషనల్ ఎస్ పి బదలీ

అడిషనల్ ఎస్ పి శ్రీ మోహనరావును నల్గొండ జిల్లాకు బదలీ చేశారు. ఆయనకు సంవత్సరం క్రితమే బదలీవచ్చింది; కానీ అమలుకాలేదు ఇప్పుడు రాజకీయ కారణాలతో బదలీ చేశారని వదంతి.

నిజానికి శ్రీ మోహనరావు రాజకీయ కారణాలతో బదలీ చేయాల్సినంత వివాదాస్పద అధికారి కాదు. ఆయనవల్ల ఎవరికీ అపకారం జరగలేదు; అపకారమూ చేయలేదు. రాజకీయాలమీద నీరుకొట్టుడుగా కాలక్షేపం చేసిన అధికారి ఆయన. అయితే ఉన్నత పోలీసు ఆఫీసరును బదలీ చేయించగలం, మా ప్రతాపం చూసి భయపడండి అని బెదరించడానికి ఆయన్ను బలి తీసుకున్నట్లున్నారు పాపం.

జమీన్ రైతు చురకలు- టెలికాం రుసరుసలు

టెలిఫోన్ సిబ్బంది సమ్మె విరమిస్తూ-సర్కారు ఉద్యోగుల మాదిరి భోగాలు అనుభవిస్తున్న వీరు ఇంకా గొంతెమ్మ కోరికలు కోరుతున్నారని గతవారం మేము చేసిన వ్యాఖ్యలకు టెలికాం సిబ్బంది రుసరుసలాడుతున్నారు. వారి కోపానికి ముందుగా మా టెలిఫోన్ బలై పోయింది. ఏ వైరు పీకి పారేశారోగాని, గతవారం పత్రిక బయటికి వచ్చినప్పటి నుంచి మా ఫోను మూగనోము పట్టింది.

జమీన్ రైతు 'కరడుకట్టిన పచ్చికార్మిక వ్యతిరేకి' అట - బొంబాయి, ఢిల్లీ నగరాలలో పనిచేసే సిబ్బందికి వచ్చే పరూపాయల తాత్కాలిక సహాయం ఇచ్చి తమకు ఇవ్వనందువల్ల 'న్యాయమైన' తమ కోర్కె తీర్చుకోవడానికి పోరాడుతున్నారట.

ఈ కోరికలో 'న్యాయం' ఎక్కడుందో మాకిప్పటికీ అర్థంకావడంలేదు బొంబాయి నగరంలో బ్రతుకు ఎంత ఖరీదైనది. ఎంత దుర్భరమైనది తెలిస్తే వీరిట్లా మాట్లాడరు. నెలకు రెండువేలు జీతాలు గ తెచ్చుకుంటూ వెంటనే కొండగుడులు జిల్లా కోరినవి బొంబాయి నగరవాసులకు, నెల్లూరు వంటి చిన్నపట్టణాలలో నివసించేవారికి సౌమ్యమైనవంటారా? ఆ పరూపాయలు ఇస్తే వీరు కట్టికపోయి బ్రతకగలరా? ప్రభుత్వంనుంచి దొరికినంత దోచుకుందామనే యావతప్ప ఆలోచనవుంటే ఏ కార్మికసంఘమూ ఈ సమ్మెకు పూనుకొని వుండదు.

మా వ్యాఖ్యలను ఖండించే ప్రకటనపై టెలికాం నాయకులు - నాగేశ్వరరావు (ఎన్ ఎఫ్ టి ఇ) విశ్వేశ్వరరావు (టిటిఈయు) ఎస్. ఎం. పీరా (ఎఐ బి టి ఇ) సుబ్బారాయుడు (ఎఫ్ ఎన్ టి ఇ) సంతకాలు చేశారు.

విమర్శించారని పత్రికాఫీసు ఫోన్ కనెక్షన్ పీకిపారేయడం ఏ కార్మిక ఉద్యమం నేర్పినపాఠమండీ, నాయకులుగారూ!

'కవికోకిల జయంతి'

కవికోకిల దువ్వూరు రామిరెడ్డి 95 జయంతి సభ 9 తేదీ టౌన్‌హాల్‌లో జరిగింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు. కవికోకిల గ్రంథాలను పరిరక్షించేందుకు దాతలుముందుకురావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి-రామిరెడ్డిగారు రైతుల గురించి, గ్రామీణ వ్యవస్థగురించి తన కావ్యాలలో వర్ణించిన తీరును ఉదహరిస్తూ చక్కటి ఆంగ్లోపన్యాసం చేశారు.

కవిలోకంలో కవికోకిల స్థానం అనుపమానమైనదన్నారు-కళాప్రపూర్ణ డాక్టర్ ఎస్‌టి జ్ఞానానందకవి. కృషీవలుడు పానశాలవంటి కావ్యాలు సాహితీ ప్రపంచంలో చిరస్థాయిగా నిల్చిపోతాయని అభిభాషించారాయన.

దువ్వూరు రామరెడ్డి విజ్ఞాన సమితి పక్షాన వక్తలిద్దరినీ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి పట్టుతో, అవార్డుతో సత్కరించారు. తనకిచ్చిన వేయిరూపాయల పర్సును ప్రొఫెసర్ వెంకటరెడ్డి తిరిగి సమితికి బహూకరించారు.

సభను తొలుత విజ్ఞానసమితి అధ్యక్షుడు శ్రీ పి వి రమణారెడ్డి స్వాగతించారు; చివర్న వర్ధమానసమాజ కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి వందనాలు చెల్లించారు.

గ్రామాధికారులు

గ్రామపాలనాధికారులనే నూతన నామధేయంతో పునర్నియామకం కాబోతున్న మునసబులు, కరణాలు 22 తేదీలోగా అప్లికేషన్ పెట్టుకోవాలి 46 మండలాలలో ఉండే గ్రామాలను గ్రూపులుగా విభజించి గతిక పోస్టులకేసన చేశారు.

"సెపప్" అప్పులు

'సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం ఫర్ అర్బన్ పూర్'' పథకం క్రింద నెల్లూరు, కావలి, గూడూరు టౌనులలో 650 మందికి అప్పులిస్తారు. ఇందులో నెల్లూరుకు 896 యూనిట్లు కేటాయించారు. ఈపథకంక్రింద అప్పుపొందగోరే అర్హతలున్నవారు 20 తేదీ సంబంధిత బ్యాంకులలో అప్లికేషన్ ఫారాలు తీసుకొని 80 తేదీలోగా సమర్పించాలని లీడ్‌బ్యాంకు మేనేజరు శ్రీ పి. భాస్కరరావు తెలియజేస్తున్నారు.

పేదవైశ్యులకు పెళ్ళిళ్ళు

నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ మహాసభ పేద వైశ్యులకు సామూహిక వివాహాలు జరపాలని నిర్ణయించింది. పెళ్ళి సమయంలో మంగళసూత్రం, కొత్త వస్త్రాలు, విందు ఉచితంగా ఇస్తారట. వివరాలకు సారెవీధిలోని మహాసభ ఆఫీసులో సంప్రదించాలి.

మరణం

జిల్లా ఆరోగ్య వైద్య శాఖాధికారిగా 1969 లో రిటైరైన డాక్టర్ కురుగుంట వెంకటరెడ్డి 12 తేదీ సోమవారం నెల్లూరులో దివంగతులైనారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు. ఆయన ఏకైక కుమారుడు శ్రీ వెంకటరామిరెడ్డి నెల్లూరు లెప్రసీ ఆసుపత్రి డాక్టరు. ఆయనకు పలుగురు మనుమలున్నారు.

డాక్టర్ వెంకటరెడ్డిని చూస్తే జిల్లా వైద్యాధికారిగా ఉద్యోగ విరమణ చేసిన విద్యావంతుడని అనిపించదు. సన్నగా పొడుగ్గా తెలుపురంగుతో చేవ్రాలు అంగవస్త్రంతో కన్పించే కోరమీసాల

— తరువాయి 6 వ పేజీలో

●● ఉత్తర క్రియలు

జననం : 19-7-1914

మంచివాడుగా అందరికీ సుపరిచితులు

మా తండ్రి

డాక్టర్ కురుగుంట వెంకటరెడ్డిగారు

రిటైర్డ్ D. M & H O.

12-11-90 తేదీ సోమవారం స్వర్గస్థులైనారు.

వారికి పురుషోత్తముని సన్నిధిన చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ,

వారి ఉత్తర క్రియలు

22-11-90 తేదీ గురువారం పెద్దకర్మ

నెల్లూరు మండపాలవారి వీధిలోని మా స్వగృహమున జరుగును.

కావున బంధు మిత్రులు తెలియగోరులాము

ఏకైక కుమారుడు : డా॥ వెంకటరామారెడ్డి

కోడలు: సుభద్ర, ఏకైక మనుమడు: విష్వక్సేనారెడ్డి,

మనుమరాళ్ళు: షీల, శిల్ప

రాజీవ్

(మొదటి పేజీ తరువాయి)

[illegible] ... పార్టీ అధ్యక్షుడు రాజీవ్ ...

మైనారిటీలో చెన్నా-కుముద్ నివేదిక

[illegible] ... కుముద్ నివేదిక పై అధిష్టానవర్గం ఎలా వ్యవహరిస్తుందో వేచి చూడాల్సిందే. ★

దివి కొండయ్య

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నాయకుడుగా నెల్లూరు లో గుర్తింపు పొందారు. [illegible] కొండయ్య దగ్గర [illegible] కొంతకాలం న్యాయవాద వృత్తి చేశారు. నెల్లూరు జిల్లానుంచి కందుకూరు [illegible] ఆయనకు నెల్లూరుతో సంబంధాలు [illegible].

శ్రీ పొదలి 1955 లోనే [illegible] శాసనసభకు ఎన్నికైనారు. 1962 లో స్వతంత్ర పార్టీ సభ్యుడిగా గెల్చారు. 1966 లో ఎమ్మెల్సీ అయినారు. 1978 శాసనసభలో స్పీకరుగా పనిచేశారు; కొంతకాలం మంత్రిపదవి సైతం నిర్వహించారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు. ★

జనవాణి

(8 వ పేజీ తరువాయి)

న్నాయి. [illegible] పిల్లలు వందల సంఖ్యలో గుంపులు గుంపులుగా రోడ్డుకో నడుస్తున్నా లారీలై [illegible]

[illegible] ... నెల్లూరు — ఎస్. కె. [illegible]

జిల్లావార్తలు

(2 వ పేజీ తరువాయి)

[illegible] సర్పంచ్ శ్రీ [illegible] రెడ్డి సురేంద్రరెడ్డి [illegible] రూపాయల వరకు [illegible] సర్పంచ్ [illegible] ప్రవర్తించడం సమంజసమా?

(5 వ పేజీ తరువాయి)

[illegible] డాక్టర్ వెంకటరెడ్డి [illegible] ఆయన నోటడంకు మా సానుభూతి.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	20 . 3 అ.
సర్వేపల్లి ..	8 . 9 అ.
నెల్లూరు చెరువు	15 . 6 అ.
సంగం ఆనకట్టపైన	2 . 2 అ.
నెల్లూరు ..	2 . 4 అ.

★

[illegible] శ్రీ త్యాగరాజ స్మరణోత్సవ సభ

[illegible] 1991 లో [illegible] శ్రీ త్యాగరాజ స్మరణోత్సవములు 1-11-90 నుండి [illegible] సహకరించ ప్రార్థన.

-కార్యదర్శి

• ఉత్తరక్రియలు •

జననం : 6-12-1948

మరణం : 6-11-1990

మా తండ్రి

శ్రీ వల్లపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గారు (మురిమెళ్ల)

6-11-90 తేది మంగళవారం హఠాత్తుగా పరమపదించారు.

వారి ఆకస్మిక మరణం మాకు తీరని లోటు. తిరిగిరాని లోకానికి వెళ్ళిన వారి ఆత్మకు చిరశాంతినికలుగజేయమని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం.

ఉ త్త ర క్రి య లు

21-11-90 తేది బుధవారం-నిలుపు
22-11-90 తేది గురువారం-ఎత్తురేవు

నెల్లూరు బాలాజీ నగర్ లో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

రాజేశ్వరమ్మ-భార్య　　　[illegible]రెడ్డి, [illegible]రెడ్డి-కుమారులు

• ఉత్తరక్రియలు •

మా తల్లిగారైన

యరబోలు శ్రీదేవమ్మ

11-11-90 తేది స్వర్గస్థురాలైనది.

ఉత్తర క్రియలు

20-11-90 తేది మంగళవారం-నిలుపు
21-11-90 తేది బుధవారం-పెద్దకర్మ

నార్తు మోపూరు గ్రామంలో మా స్వగృహమున జరుగును. కాన తెలియజేయడమైనది.

యరబోలు వెంకటరామిరెడ్డి
,, డా॥ రాజారామిరెడ్డి
,, హరిప్రసాద్ రెడ్డి, సర్పంచ్
,, ప్రభాకరరెడ్డి, కంట్రాక్టర్
,, డా॥ వై. ఎస్. రెడ్డి ENT స్పెషలిస్ట్

"దాగుడుమూతల దాంపత్యం"లో అక్కినేని-రమ్యకృష్ణ

ఇప్పుడిక తెలుగు చిత్రాల్లో నాగుపాములే హీరోలు!

కృష్ణ 'నాగాస్త్రం'' రూపొందించారు. అది విజయవంతమైంది. ఇంకేముంది తెలుగు నిర్మాతలు గొర్రెల మందలా పోలోమని నాగుపాములక్కడున్నాయా అని వెదికి వెదికి బయల్దేరారు. నిజానికి నాగాస్త్రం హిందీ నాగిన్ కు స్వేచ్ఛానువాదం అనదగిన కాపీసరకు; ఆ కాపీలకు కాపీలకే జెరాక్స్ కాపీలు తీయడానికి నిర్మాతలు ఎగబడుతున్నారు. ఇంకొక్క సినిమా ఈమాదిరి నాలుగురాళ్లు సంపాదించి పెట్టిందంటే.. తెలుగులో ఇక నాగుపాములే హీరోలౌతాయి, హీరోయిన్లుగానూ మారుతాయి.

జనతామహాలక్ష్మి ప్రొడక్షన్స్ అనే సంస్థ 'నాగప్రతిజ్ఞ' అనే చిత్రం ప్రారంభించింది. నాగభక్తురాలైన నాయిక ఉత్తమురాలైన తన భర్తను ఎలా రక్షించుకున్నదన్నది ప్రధాన ఇతివృత్తం. ఇందుకోసం రెండుగంటల చిత్రం పాములతో.. అనుకూలమైన గ్రామాన్ని మన రాష్ట్రంలోని కొన్ని దేవాలయాలలో చిత్రీకరిస్తారట. సురేష్, యమున, సంజయ్ మిత్రా, రమ్యకృష్ణ, ప్రదీప్ శక్తి, తనికెళ్ల భరణి, త్యాగరాజు తారాగణం. సంగీతం: కె.వి. మహాదేవన్. కెమెరా: కబీర్‌లాల్. దర్శకత్వం: కోయిన సుబ్బారావు.

మద్రాసు సినిమా వార్తలు

ప్రేక్షకుల నిరసనతో నలుగురికి సెన్సార్ సభ్యత్వం రద్దు

కాలేజ్ ఆవరణలో అమానుషంగా ఒక అమ్మాయిపై జరిగిన అత్యాచారం సన్నివేశం గల "కాలేజ్‌గర్ల్" అనే హిందీ చిత్రం యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందించబడిందని నిర్మాత ప్రకటించాడు. కాని, ఆ చిత్రం పట్ల విద్యార్థి సంఘాలు, సాంఘిక సేవాసమితులు, కొన్ని రాజకీయ పక్షాలు కూడా తీవ్ర నిరసనను వ్యక్తంచేయడంతో ఆ చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ జారీచేసిన నలుగురు సెన్సార్ సభ్యులను సెన్సార్ బోర్డ్ ఛైర్మన్ తొలగించారు. మన తెలుగు నిర్మాతలు కూడా ఇలా యదార్థ సంఘటనల ఆధారంతో అంటూ వివాదాస్పదమైన చిత్రాలు తీస్తున్నారు. ఎక్కడో చెదురు ముదురుగా తప్ప ఇంత తీవ్రంగా ఎవరూ నిరసనను వ్యక్తంచేయడం లేదు. "అయ్యర్ ది గ్రేట్" అనే మలయాళ చిత్రం మద్రాసు సఫైర్ థియేటర్‌లో హౌస్‌ఫుల్‌తో ప్రదర్శింపబడుతోంది. 'అయ్యర్ మాత్రమే గొప్పవారు'' అని టైటిల్ అర్థం వెలుతోందని వన్నియర్ సంఘంవారు తీవ్రంగా హెచ్చరించడంతో ఆ థియేటర్ వద్ద ఉన్న పోస్టర్స్, కట్ అవుట్స్, హోర్డింగ్స్ మీదున్న టైటిల్‌ని మాత్రం కప్పుతూ పేపర్లు అంటించవలసివచ్చింది. నిజానికి ఈ చిత్రంలో ఎక్కడా కులాల ప్రసక్తి ప్రస్తావనైనా లేదు. సెన్సారైన చిత్రం పేరును మార్చడానికి వీల్లేదు గనుక థియేటర్ వాళ్ళు అలా పోస్టర్లు వగైరాలమీద టైటిల్‌ను మాత్రం మూసి

—కొరవ 8 వ పేజీలో

ప్రేక్షకులపై కృష్ణ విసిరిన సమ్మోహనాస్త్రం నాగాస్త్రం

చిత్ర సమీక్ష
గిద్దలూరు గోపాలరావు

సాంఘికము, జానపదము కలగలుపు చేసి తయారుచేయబడ్డ ఒకటి రెండు చిత్రాలు ఇటీవలికాలంలో కొంతవరకు విజయవంతమైనాయి అని చెప్పనవసరం లేదుగా! మన తెలుగువారిదంతా గొర్రెదాటు పద్ధతేగా! ఇలా సాంఘికాన్ని, జానపదాన్ని కలగాపులగంచేసి రూపొందింపబడినదే కృష్ణ దర్శకత్వంలోని 'నాగాస్త్రం' చిత్రం.

ఈ చిత్రంలో ఓ ధ్యేయం కనబడుతుంది. మానవశక్తికి మించినది, మానవ మేధను అధికమించినది మరేదీలేదని ఈ చిత్రం చాటిచెప్తుంది. రోదసీలోనూరి గ్రహాలను చేరి వాటి స్థితిగతులను తేల్చివేస్తున్న మానవశక్తిముందు ఏ మంత్రశక్తులు, ఏ తంత్రయుక్తులు నిలువలేవని నిరూపించింది. ధైర్యసాహసాలు, మేధాశక్తి, గుణసంపత్తివున్న మానవుడు ఈలోకంలో సాధించలేనిదంటూ ఏదీ వుండదనిగూడా తేటతెల్లంచేసింది.

చిత్రం ఎత్తుగడ బాగుంది. ఓ ఎస్టేటుకు యజమానియైన శేఖర్ అనే యువకుని సాహసకృత్యాలతో చిత్రం ప్రారంభమవుతుంది. అడవిలో చిరుతపులికి ఎరకానున్న ఒక స్త్రీని కాపాడేందుకు ఆ చిరుతపులితో పోరాడుతాడు శేఖర్. నాగలక్ష్మి అనే యువతిని ఒక గ్రద్ద పొడిచి చంపేందుకు ప్రయత్నిస్తుంటే ఆ గ్రద్దను తుపాకితో కాల్చిచంపుతాడు శేఖర్. అలాగే నాగలక్ష్మిని, గూడెంలోని ఒక రౌడీ బలాత్కరిస్తుంటే నాలుగుతన్ని వాడిని తరుముతాడు. శేఖర్‌లోని ధైర్యసాహసాలను, బుద్ధికుశలతను, సుగుణసంపత్తిని గుర్తించిన నాగలక్ష్మి తనకు కావలసిన మానవుడు శేఖరేనని అతన్ని ప్రేమిస్తుంది. అతనిచేత ప్రేమించబడుతుంది. అతన్ని పెళ్ళిచేసుకుంటుంది.

నాగలక్ష్మి నాగరాజు కూతురు. అవసరమైనప్పుడు ఆమె నాగుపాముగా మారగలదు. తిరిగి మానవరూపం దాల్చగలదు. అలాంటి నాగకన్యకు తాను సాధించదలపెట్టిన లోకోత్తర కార్యానికి ఒక మానవోత్తముని ధైర్యసాహసాలు కావలసివచ్చాయి. అందుకే ఆమె శేఖర్‌ను ప్రేమించి పెళ్ళిచేసుకుంది. ఇక్కడే సాంఘికానికి, జానపదానికి లంకె పడింది.

నాగలక్ష్మి సాధించాలనుకున్న లోకోత్తర కార్యం ఏమిటయ్యా అంటే, అది తెలుసుకునేందుకు మనం కొంత వెనక్కు వెళ్ళాలి. అంటే ఫ్లాష్ బ్యాక్ లోకి మరలాలి.

నాగలక్ష్మి తండ్రియైన నాగరాజు పడగ మీద దేవతా మహిమలుగల ఒక మణి వుంటుంది. ఆ మణిని పొందినవాడు లోకాన్ని జయించగలడు. మాయలమరాఠీలాంటి ఒక మాంత్రికుడు నాగరాజు పడగను నరికి ఆ మణిని స్వాధీనం చేసుకుం

—కొరవ 8 వ పేజీలో

దాసరి, రాజశేఖర్ చిత్రం ఆదిలోనే అభాసుపాలైంది!

దాసరి నారాయణరావు దర్శకత్వంలో విజయలక్ష్మి ఆర్ట్స్ అధినేతలు శివరాజు, వెంకటరాజు "నియంత" అనే చిత్రాన్ని డాక్టర్ రాజశేఖర్ హీరోగా తీయదలచారు. తీరా రికార్డింగ్ ప్రారంభించబోయే సమయంలో రాజశేఖర్ భార్య జీవిత ఆ కథలో కొన్ని చేర్పులు, మార్పులతోబాటు కొన్ని పాత్రలకు కొందరు తమిళ నటీనటులపేర్లు సూచించిందట తానే ఓ నియంతలా. ఇది సహించలేకపోయారు దర్శక నిర్మాతలు. ఇప్పుడు రాజశేఖర్ బదులు మరో యువ హీరోతో చిత్రాన్ని తీయడానికి నిశ్చయించారు. "కథ విభిన్నాంశంతో ఉండాలి. ప్రజలు విశిష్టమైన పాత్రల్లోనే నేను నటించాలని కోరుకుంటారు. వాటికి తగ్గ ఇతివృత్తం ఉందా లేదా అనే విషయమై ఆదినుంచీ నా జీవిత భాగస్వామి అయిన జీవిత శ్రద్ధాసక్తులు కనబరుస్తూనే ఉంది. ఈ విషయం తెలిసికూడా ఆమె మీద నిర్మాతలు అభాండాలు వేయడం అన్యాయం," అని డాక్టర్ రాజశేఖర్ సంజాయిషీ. మొత్తం మీద ఆదిలోనే ఓ జటిలమైన సమస్య పరిష్కారమైనందుకు ఉభయులూ హాయిగా ఊపిరి తీసుకోవచ్చు. ★

ఊడిపోయేముందు ఉపేంద్ర ప్రదర్శించిన స్వామిభక్తి!

కృష్ణ రూపొందించిన ''నా పిలుపే ప్రభంజనం'' చిత్రం మూడేళ్ళ క్రితం విడుదలైంది. అప్పుడెవరూ అభ్యంతరం చెప్పలేదుగాని, నవంబర్ 6 న సమాచార ప్రసారశాఖ మంత్రిత్వం హీరో కృష్ణకు ఒక లేఖ పంపింది. ఫిలిమ్స్ డివిజన్ టెక్నికల్ ఆఫీసర్‌కు నవంబర్ 9 లోగా ఆ చిత్రం రెండు నెలలపాటు ఎక్కడా ప్రదర్శింపబడకుండా నిషేధింపబడుతుందట. దీనికి స్పందించిన కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ కార్యదర్శి ఇ. అన్నదను ''ఇది రాజకీయ కక్షతో కూడుకున్నది. మంత్రి పి. ఉపేంద్ర రాజకీయ స్వప్రయోజనాల కోసం ఈ చర్యకు పూనుకుని, తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కనుక ఈ లేఖను ప్రభుత్వం మంత్రి ఉపసంహరించుకునేలా చేయాలని మనవి'' అంటూ రాష్ట్రపతికి విన్నవించుకున్నారు. ఆ చిత్రంలో ప్రధానపాత్రకు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ ఎన్.టి. రామారావు పోలికలున్నాయని ఉపేంద్ర భావించి ఉండొచ్చని, ఆ చిత్ర నిర్మాతకు ఏ రాజకీయవేత్తనూ హేయంగా చిత్రీకరించే ఉద్దేశ్యం లేదనికూడా అన్నదను తెలియజేశారు. ఇంతలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పుటుక్కున కూలిపోయింది. మంత్రిగా ఉపేంద్ర తీసుకున్న చర్య హీరో కృష్ణపై ఈ అస్త్రం సంధించడం దొంగలుబడిన ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు ఎప్పుడో విడుదలైన చిత్రం గురించి మూడేళ్ళ తర్వాత ఈ చర్య ఏమిటో ×

Before the Addl. Motor Accidents Claims Tribunal Nellore
I. A. No. 518/90
O. P. No. 6/89
Between
K. Venkatamma -Petitioner
Vs
C. Muddu Krishnaiah and another Respondents
To
Proposed party కు నోటీసు
A. Rajendra Reddy owner of Lorry A H J 2914 New Booking home pet Vijayawada-2

పై నంబరుగల కేసులో పై పిటిషనరు మిమ్మల్ని 3వ రెస్పాండెంటుగా చేర్చమని కోరుచూ, పై కోర్టులో పిటిషను దాఖలు చేసియున్నారు. దానిపై నోటీసునిమిత్తం 28.11.90 తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదాలో పగలు 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణను తెలుపు కొనవలెను లేనియెడల మీ పరోక్షమందు విచారించబడునని ఇందుమూలముగ మీకు తెలియజేయడమైనది.

-చిప్పాల మాంకొండయ్య
పిటిషనరు తరపు అడ్వకేటు

In the court of the Addl. District Judge-Anantapur
. P 87/90
Between :
V. Ratnamaiah Achar -Petitioner
Vs.
V. Janardhana Holla & others -Respondents
Hanumantha Reddy Driver M E K 4191 Tipper Lorry P.A. B R Dam Anantapur (Dist)

పై నంబరులో అర్జీదారుడు కాంపెన్సేషను గాను అర్జీ దాఖలు చేసియున్నందున మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టువారి యెదుట 28-11-90 తేది పగలు 10-30 గంటలకు స్వయముగానీ లేక వకీలుద్వారాగానీ తెలుపుకొనవచ్చును లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

-ఎ. రామనాథరావు, ఎల్. జయరాములు
పిటిషనరు తరపు అడ్వకేట్లు

In the Court of the District Munsiff, Cuddapah
O. S No. 590/89
Rayalaseema Grameena Bank Cuddapah -Plaintiff
Vs.
1. Gangareddy Subbireddy S/o KondaReddy Hindu, Business, Yerramukkapalli Cuddapah -Defendants
2. Pattem Venkataramana S/o. Venkataiah Hindu, Business, residing Near Railway station Cuddapah

NOTICE

Please take notice that the above plaintiff filed the suit for recovery of loan dues. The same stands posted to 22-11-90 for your appearence If you fail to appear on that day a 10-30 A. M. before the above court, the suit will be decided as ex-parte

K. NIRANJAN KUMAR
Advocat for the petitioner

శివారెడ్డి పద్యాలు

ప్రధాని చంద్రశేఖరం

అందరయ్యా! మందిరాన్ని గొడ్డలావు
మైనారిటీలకు ఇయ్య లేవా!
నావు, అటలోయ్యనావ వి.పి. సిగు
ఏమయ్యాడు గాంధులేని యేసి!

ప్రతివాడికి నోటుంది
ప్రతిమనిషికీ నోరువుంది ప్రతిదేదనూ
వ్యతిరేకించబోక దాని
వితనమోర్చి అదని సహించాల్సినదో!

వి.పి. సింగు

వి.పి. సింగుగారు వాపోయ్యలాకలం
చెయ్యజాలివారే చేసేదేమి
లేదు యింక, మునిగిపోదు యింతటితోని
మునుగుదిన్ని రెస్టుతీసుకోండి

ఎంతమంది ప్రభువులేలారో పోయారో
యీ భరతదాన్ని యింతవరకు
పర్మనెంటుగావు పదవులేవీగూడ
అయిపోయాక ఏమి అన్ని యింతే;

రాజీవగాంధి

పదవికోరదు మనకు మైనారిటీ మనిష్ని
మొయ్యరానిబరువు ముందరోచ్చు
నీవుకావలంటే నీకీర్తిదలం
ఎవరుకాదనేది ఎంతభాగ్యం

ఓటరు నమ్ముతున్న నాయకుడు కేకవి
ఓటరు బోధిస్తు నాయడు అదర
ఏమార్పు యిందు యీ రాజకీయాల్లో
రాలిపోర్చు పుట్టో రాజకీయ్య!

డాక్టరు గోపాలరెడ్డి

చదువుసాములన్న, సారస్వతంబన్న
వడుగులెత్తురావు, పట్టుగొమ్మ
మీవు కాంగిరెసుకు పిల్లానభునిమీవు
గోపాలయ్య! సెన్సుగాడదెనిను!

ఆచార్య రంగ

రైతువారధవుండు రంగ పుట్టినరోజు
జన్మదినము తెలుగు జాతికొక
గర్వకారణమ్ముగా నేను భావిస్తి
పారితోషికంగ పద్యం ప్రాసి!

బోఫోర్సు

గ్రూపుపాలిటిక్సు బోఫోర్సు విషయమ్ము
ఇప్పుడే చూసింది యిద్రచిచ్చి!
పోయినదాన్నిగూర్చి ప్రౌఢ ప్రమాణమ్ము
గోకటాడు, పెద్దగొడవరచ్చ!

ఎవరు తిననివాడు యీ గడ్డులోజుల్లో
అరగి చనోడు అంతో యింతో,
తి చెక్కిన్ని ఏమి గొంటుటోడటి మున్ని
మనకుదేనికోయి మందిగాదు!

నాటకాలు

(2 వ పేజీ తరువాయి)

ఈనాటి ప్రచుర ప్రచారములుగాని, విప దులు, ఉపాకరణములుగాని లేని ఆ రోజులలో- ఆశ్చర్యముగా నాటకముల నాడి పేప బడసినాడు. నేడెన్నియో సౌకర్యములున్ననూ వానితో, సరిపోల్చదగిన వాడు ఏ ఆరడజనైనా యున్నారాయని నా సందేహము.

జ్ఞానోదయ సమాజము

వర్తమానసమాజమునకు దరిగలు, ఉద్యోగ పాయిగాని, ఆంధ్రభాషాభిమాని సమాజమున చేరగల పాండిత్య ప్రకర్షలుగాని లేకున్ననూ, నాట్యకళయందు అభిమానము గల కొందరు యువకులు చేరి జ్ఞానోదయ సమాజముగా నేర్పడిరి. వీరు సామాన్యులు, యువకులవగుట మొదటి పైయుభయుల దృష్టికి రాగలేదు నెల్లూరున మా మిత్రులలో గొప్పపండితులు, వర్తమానసమాజమున పెద్దలు నొకరు ఈ సమాజము పేరను జప్పతెలుగులోకి— "తెలివి తెల్లవారినమాట" అని వికటముగ అనువదించిరి.

అయితే ఈ సమాజమున వృద్ధికివచ్చిన వారే కీ శే. శ్రీ నెల్లూరి నాగరాజారావు గారు; వీరు పిదప రంగస్థలమునవేగాక వెండి తెరపైకూడ రాణించిన సంగతి ఎల్లరకూ ఎరుకయే వీరు ఓర్పిక లం కష్టపడి స్వయముగా అభినయమునేర్చి, కీచకుడు, హిరణ్యకశ్యపుడు, పఠాన్ రుస్తుం మున్నగు పాత్రలను చక్కగా నిర్వహింపసాగిరి. ఆ పిదప వెండితెరపై, దశరథుడు ఇంద్రుడు, శకుని, రాసిపా మున్నగు పాత్రలను వహించిరి. శ్రావ్యముగా పద్యములు చదువ నేర్చిన రాయప్రోలు సుబ్రహ్మణ్యంగారిందు వాయపాత్రలను ధరించెడివాడు అయితే వీరికి రాజపాత్రకు వలయు అకృతిలేదు వచనలోను చర్యలోను కొన్ని వికృతము లాదప్పువాడు. కాని వచనముగాని, పద్యముగాని పాటగాని విస్పష్టముగ చదువగలిగిన వాడు చక్కగా అభినయించెడివాడు. నేం మూరల రామకృష్ణయ్యగారును ఇందుమనిం దుకు నారంభించినవాడు. కాకినాడవారును ఇందు తయారైన సుప్రసిద్ధనటులు. ఈ

సమాజముతో నాకు పెద్ద పరిచయము లేదు. కాని అవకాశము కలిగినప్పుడు వారి నాటకము లెప్పుడైనా చూచెడివాడను.

ఆంధ్రసభ

నెల్లూరున విద్యా వినోదప్రియులైన యువకులు వకీలువృత్తి నవలంబించునాటికి నాటకముల విషయమై వర్తమాన సమాజము కొంత తరిగినది. ఆంధ్రభాషాభిమాని సమాజమునకును ప్రొద్దు తిరిగినది. అప్పుడు ఆయా సమాజములనుండి కొందరు చీలిరాగా శ్రీ రాములూరి శివరామయ్యగారి యాజమాన్యమున ఈ సభ ఏర్పడినది. ఈ సభయు కొంతకాలము నాటకములాడి మెప్పుగాంచినది. ప్రస్తుత మీ సభ మా మిత్రులు బంధువులునైన శ్రీ చివుకుల పాలకొండయ్యగారి యాజమాన్యమున నడచుచున్నది వీరు విద్యాగోష్ఠులయందును పాల్గొనుచుందురు దీని యాజమాన్యమున నెల్లూరి మండలకవుల సమావేశమును, సత్కారమును జరిగియుండెను ఈ సమాజము యొక్క ప్రథమావస్థయందు వీరి వేవైనా ఒకటి రెండు నాటకములు చూచినానేమో.

నెల్లూరి మిత్రులతో నాకుగల విశేష పరిచయమున, నే స్వయముగ చూచినవే గాక పెద్దలవల్ల విన్నవియు, శ్రీ వంగోలు వెంకటరంగయ్య ప్రభృతుల వ్రాతలవల్ల తెలిసినవియు కూడ, కలిపి వ్రాసితిని. ఇంతవరకు నాటకములగూర్చి వ్రాసిన వారు నెల్లూరు నటులగూర్చి తగినంత వ్రాసి యుండలేదు.

సింహపురి

(4 వ పేజీ తరువాయి)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి, రక్తదాతలు శ్రీ సి హెచ్ నారాయణ, సి. హెచ్. ఆనంద రాంసింగ్, వి. రవీంద్ర ఎం. రామప్రసాద్ తదితరులు సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 21 మంది రక్తదానం చేశారు. సి పి ఎం నాయకుడు శ్రీ జక్కా వెంకయ్య, ఇది మరి సామరస్యం కోరకూ

తెలుగునుంచి 'కలవని కలలు' హిందీలోకి అనువాదం 'అధూరా సఫర్' పఠన సభలో సుందర చెంగయ్య, అనువాదకుడు అమ్మిరాజు చలకుమార్, పుల గుండ్ల రామకృష్ణయ్య, సి సి సుబ్బరాయులు రెడ్డి, దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య, ఇంపావులూరి కామేశ్వరరావు

చేసిన దానం కాలట్టి. ఒకసంవత్సరం వారి రక్తాన్ని ఇంకొక మతందారికి ఇవ్వడం సాధ్యపడి గా వుంటుందని సూచించారు. హెడ్క్వార్టర్స్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాలరావు ఈ సూచనను అంగీకరించారు.

కో ఆపరేటివ్ బ్యాంకు వీడ్కోలు

నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ షేక్ ఇమాంసాహెబ్ రిటైరైన సందర్భంగా 1 తేది వీడ్కోలుసభ జరిపారు. బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ ఎల్ నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి రవిరాజ్, కార్యదర్శి శ్రీ డి వెంకటేశ్వర్లు, సహోద్యోగులు శ్రీ డి దశరథరామయ్య, శ్రీ కనుమర్ల సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు.

ప్రైవేట్ టౌన్ బస్‌లలో విద్యార్థులకు పాస్‌లు

నెల్లూరు టౌన్ బస్సు లన్నింటికీ వర్తించేవిధంగా, విద్యార్థులకు కన్సెషన్ పాస్‌లు జారీచేయాలని, బస్ ఓనర్ల సంఘం నిర్ణయించింది. రాయితీ పొందగోరే విద్యార్థులు మద్రాసు బస్టాండు దగ్గర స్వాతి హోటల్ ఎదురుగావున్న సైన్ ట్రావెల్స్ కార్యాలయంలో తమ ఐడెంటిఫికేషన్ కార్డు చూపి, పాస్ తీసుకోవచ్చు. అది అన్ని ప్రైవేట్ టౌన్ బస్‌లకూ వర్తిస్తుంది.

విద్యార్థుల పేరుచెప్పి, ఇతరులుకూడా పాస్‌లు తీసుకొని బస్‌లలో లేనిపోని న్యూసెన్స్ సృష్టిస్తున్నందువల్ల, పాస్‌ల జారీని క్రమబద్ధం చేయదలపెట్టామని బస్ఓనర్ల సంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. రమేష్ తెలియజేస్తున్నారు.

రిక్షా కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, దేశంలో రిక్షా కార్మికులందరికీ వర్తించే పథకం ఒకటి ప్రవేశపెట్టింది. పదేళ్ళ నుంచి డెబ్బయ్యేళ్ళ లోపు రిక్షా కార్మికుడెవరికైనా-రిక్షాతొక్కేసమయంలో ప్రమాదం జరిగితే, ఇన్సూరెన్స్ కంపెనీ 3 వేల నుంచి 6 వేల రూపాయల లోపు నష్టపరిహారం చెల్లిస్తుంది. ఇదికాక ఆస్పత్రి కయ్యే ఖర్చు వెయ్యిరూపాయల వరకు కంపెనీయే భరిస్తుంది.

ఈ సౌకర్యం పొందడానికి రిక్షా కార్మికులు నవంబరు 15 తేది లోపల మండల రెవిన్యూ కార్యాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలి. తమ రేషన్ కార్డులను కూడా వారు ఎం ఆర్ ఓ ఆఫీసుకు తీసుకువెళ్ళి చూపించాలి!

ఆటల్లో డి కె డబ్ల్యు విద్యార్థినుల ప్రతిభ

డి. కె. డబ్ల్యు కాలేజి విద్యార్థినులు ఇటీవల కడపలో జరిగిన వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అంతర్‌కళాశాల ఆటల పోటీలలో పలు బహుమతులు గెల్చుకొని వచ్చారు. జావెలిన్ త్రో, షాట్‌పుట్, డిస్కస్ త్రో, టెన్నికాయిట్‌లలో ఈ కాలేజీకి మూడు షీల్డులు లభించాయి; అథ్లెటిక్స్‌లోనూ బహుమతులు లభించాయి.

జావెలిన్‌త్రోలో సరస్వతి, శైలజ, మాలతి అనే విద్యార్థినులు ప్రశంసార్హంగా ఆడారు; ఖో-ఖో లో కుమారి రజని 7 నిముషాలు ఔట్ కాకుండా ఆడి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. కుమారి గ్రేస్, కుమారి వహీదుల సారథ్యంలో టెన్నికాయిట్‌లో షీల్డుసంపాదించిపెట్టింది. పరుగుపందెంలో కుమారి శైలజ, కుమారి నిర్మల ఫస్ట్ వచ్చారు.

కొత్తగా వచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీ సి. కొండలరావు కోచింగ్ మహిమే ఈ ప్రైజుల పరంపర అని విద్యార్థినులు మెచ్చుకుంటున్నారు; మేమూ కంగ్రాచ్యులేషన్స్ చెప్తున్నాం! ★

పంచాంగం

నవంబర్ తిథులు

కార్తీకమాసము :

17 తేది శని అమావాస్య పగలు 1.10 గం॥ వరకు

మార్గశిర్ష మాసము :

18 తేది ఆది పౌర్ణమి సా॥ 3 గం॥ వ॥
19 సోమ విదియ పగలు 5.20 ,,
20 తేది మంగళ తదియ రాత్రి 7.30 ,,
21 తేది బుధ చతుర్థి రాత్రి 9.30 ,,
22 తేది గురు పంచమి ,, 11 ,,
23 తేది శుక్ర షష్ఠి ,, 12.10 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

మారిషస్

(4 వ పేజీ తరువాయి)

[illegible]

సినిమా

(7 వ పేజీ తరువాయి)

[illegible]

కర్పూరంవల్ల ఇబ్బందులు

[illegible]

ఉమ్మడి పాప

[illegible]

నియోజకవర్గంలో కృష్ణ

[illegible]

చిత్రసమీక్ష

(7వ పేజీ తరువాయి)

[illegible]

In the Court of Addl Dt Judge, Anantapur
O P. No. 107/88

I. A. No. 334/89

Between:
Buttur Gangappa -Petitioner

And K Nazeer Basha
S/o. Kasimpeera,
D No 1/777-50
Revenue Calony
Kadiri -Respondent

Notice to the proposed Respondent

The petitioner filed a petition to add the above respondent as a party in the above O P. In this connection, the court notices could not be served on the said proposed respondent The matter is posted to 22 11-90 for appearence of the respondent and filing objections if any, failing which the above petition will be decided exparte Hg. 22-11-90

P. G. VITTAL
Advocate forthe Petitioner

గూడూరు [illegible] కోర్టులో

O P. No. 5/1990

1) [illegible]
2) [illegible]
3) [illegible]
4) [illegible]
5) [illegible]

- నోటీసు -

పై నంబరులోని [illegible] రూ. 17,000/-ల [illegible] తేది 14-12-1990 [illegible] 10 గంటకు [illegible]

[illegible]

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore